నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 07 ఏప్రిల్ 2024 | పేజీలు 10

# నిబంధనలతో ఎన్నికల విధులు నిర్వహించాలి


పోలీసు అధికారులకు సూచనలు ఇస్తున్న అదితిసింగ్

## ఎన్నికల అధికారి అదితిసింగ్

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్
సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన నిబంధనలు పాటిస్తూ అందరూ కలసికట్టుగా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితిసింగ్ అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎం.సి.సి, ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టి., ఈ.ఎస్.టి, బృందాలు, పోలీస్ అధికారులతో కచ్ఛపి ఆడిటోరియంలో కమిషనర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ ఎన్నికల విధులు

మిగతా 2 లో

# సంక్షేమ సారథికి మరో సారి పట్టం కడదాం

## రణధీరపురం లో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం


తన అన్నకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్**
"పల్లెలో పర్యటిస్తూ.. కనిపించిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్ల అక్కడి జనం అంతే అభిమానం.. ఆత్మీయతను చూపించారు. ప్రతి ఇంటా హారతులు పట్టి స్వాగతం పలికారు.. మే 13న జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని మాట కూడా ఇచ్చారు." తిరుపతి రూరల్ మండలం రణధీరపురం పంచాయతీ పరిధిలో శనివారం "మీతోనే మీ మోహిత్" కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ సారథి

మిగతా 2 లో

# ముస్లింల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ తోనే

## శ్రీకాళహస్తి రంజాన్ ఇఫ్తార్ విందులో తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి


ఇఫ్తార్ విందులో పాల్గొన్న బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్
శ్రీకాళహస్తినియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జలసుధీర్ పవిత్ర రంజాన్ పండుగ దినాలను పురస్కరించుకొని, ఈ నెలలో అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు ఉండే ముస్లిం సోదరులకు శ్రీకాళహస్తి పట్టణంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు, ముందుగా ఉపవాస దీక్షలు ముగించేందుకు వారికి అష్ , మరియు ఖర్జూర పండ్లను అందజేశారు, అనంతరం దైవ ప్రార్థనలు నిర్వహించారు ,ఈ ప్రార్థనలో బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు,.ఇఫ్తార్ విందులో అనేకమంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు,

మిగతా 2 లో

# ప్రమాదాలకు నిలయంగా కోట క్రాస్ రోడ్డు

## తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

మిగతా 2 లో




# నగర అభివృద్ధికి బిజేపి సహకారం అవసరం

## ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు


బీజేపీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** : కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజేపి మూడోసారి అధికారంలోకి వస్తుందని తెలుగుదేశం, బిజేపి బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజేపి పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్రంతోపాటు తిరుపతి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వీలవుతుందని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ 44వ ఆర్భావదినోత్సవం శనివారం ఆ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, ఉమ్మడి అభ్యర్థి జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బిజెపి కార్యాలయం నుంచి అన్నమయ్య సర్కిల్, ఎం ఆర్ పల్లి, బాలాజీ కాలనీ, ప్రకాశం రోడ్డు, గాంధీ రోడ్డు పాత మున్సిపల్ కార్యాలయం మీదుగా వివి మహల్ సర్కిల్, నంది సర్కిల్ వరకు భాను ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ ర్యాలీలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. బిజేపి ఏర్పాటైన తక్కువ సమయంలో అధికారం చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోందని ఆరణి శ్రీనివాసులు అన్నారు.

మిగతా 2 లో

## నిష్పక్ష పాతంగా ఎన్నికలు జరిగేందుకు

# అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి


అధికారులకు సూచనలు ఇస్తున్న ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

## జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో, నిష్పాక్షిక పారదర్శకంగా సాధారణ ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని, ఓటర్లు ప్రశాంతంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు అందరూ సహకరించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ మార్చి16న విడుదలైన నేపథ్యంలో ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల ఏప్రిల్18న విడుదల చేయబడుతుంది అని, నామినేషన్లు

మిగతా 2 లో

శ్రీకాళహస్తిలో కోలాహలంగా

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వివరాలు 3లో

## రంజాన్ వేళలు

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.23 (ఆదివారం)
సహారీ ( ఉదయం)
4.42(సోమవారం )

## ప్రమాదాలకు నిలయంగా కోట క్రాస్ రోడ్డు

**కోట, మేజర్ న్యూస్ :** కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరితో వాహన చోదకులు, పాద చారులు క్రాస్ రోడ్డు వద్ద తమ ప్రాణాలను పణంగా పెట్టవలసిన పరిస్థితి దాపరించింది. క్రాస్ రోడ్డు వద్ద ప్రధాన సూచిక బోర్డులు, డైవర్షన్ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలుకు గురి అవుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం డివైడర్ను ఢీకొని కారు ప్రమాదానికి గురి అయింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఎవరికి ఇటువంటి ప్రమాదం జరగలేదు. గతంలో ఇదే ప్రదేశంలో కార్లు, లారీల డివైడర్ ఢీకొని వాహన చోదకులకు తీవ్ర గాయాలయ్యాయి. అయినా ఆర్ అండ్ బి అధికారులు మాకు సంబంధం లేదన్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.అడ్డరోడ్డు వద్ద వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలను పాటిం చకపోవడం ఒక ఎత్తు అయితే, అధికారులు సూ చిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడం మరొక తంతుగా మారింది. అడ్డ రోడ్డు వద్ద ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, పోలీసులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, సూచిక బోర్డుల ఏర్పాటుకు కృషి చేయాలని పలువురు కోరుచున్నారు.

## నగర అభివృద్ధికి బిజెపి సహకారం అవసరం

వచ్చే ఎన్నికల్లో కూడా కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. తిరుపతిలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి గెలిపించడంతో పాటు బిజెపి ఎన్నికల గుర్తైన కమలంపై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్ ను గెలిపించాలని ఆరణి శ్రీనివాసలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మునిసుబ్రమణ్యం, పొన్నగంటి భాస్కర్, అజయ్ కుమార్, వరప్రసాద్, పెనుబాల చంద్రశేఖర్, డాక్టర్ శ్రీహరి రావు, డాక్టర్ నరేష్, మల్ల కుప్పం శేఖర్, నాధముని, వేదవతి రాయల్, ప్రశాంతి రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సొమ్ము ను అప్పగించిన పోలీసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ..** రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ కు ఆటోలో వెళుతూ పోగొట్టుకున్న సొమ్మును పోలీసులు భక్తుడుకి అప్పగించారు. ఈస్ట్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి చెందిన ఓ భక్తుడు శ్రీవారిని దర్శించుకుని తిరుగు వెళ్లేందుకు రైల్వే స్టేషన్ వద్ద బస్టాండ్కు ఆటో ఎక్కాడు. బస్టాండ్ లో ఆటో దిగి భక్తుడు వెళ్లిపోయాడు. ఆటో డ్రైవర్ నగేష్ భక్తుడు పోగొట్టు కున్న వస్తువులను గుర్తించాడు. వెంటనే ఆటో డ్రైవర్ భక్తుడు పోగొట్టుకున్న 5 వేల రూపాయల నగదు, శ్రీవారి ముడుపు 15 వేలు, జత కమ్మలు, వెండి కాళ్ళ పట్టీలు సెల్ ఫోను, ఎటీఎం కార్డులు గుర్తించి పోలీసులకు అప్పగించాడు. తాను పోగొట్టుకున్న నగదు, ఆభరణాల కోసం ఫిర్యాదు చేసేందుకు భక్తుడు ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు వచ్చాడు.తాను పోగొట్టుకున్న ఆభరణాలు నగదు అనవాళ్ళు పోలీసులకు వివరించాడు. దీంతో ఆన వాళ్లు బట్టి ఈస్ట్ ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది వాటిని తిరిగి భక్తుడికి ఇచ్చారు.



# రోజమ్మను హ్యాట్రిక్ తో మళ్ళీ గెలిపిస్తాం

**పుత్తూరు మునిసిపాలిటీ 12 వ వార్డు లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి రోజా**



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** నగరి నియోజకవర్గంలో అభివృద్ధికే ఆదర్శంగా నిలిచిన రోజమ్మ ను మళ్ళీ హ్యాట్రిక్ తో గెలిపించుకుంటామని పుత్తూరు మునిసిపాలిటీ 12 వ వార్డు లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మహిళలు, యువత స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా ముత్తరాసి కండ్రిగ, కోనప్పగుంట, చిన్నబ నాయుడు కండ్రిగ, కుందేలుగుంట ఎస్టీ కాలనీలలో వైసీపీ నాయకులు కార్యకర్తలతో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, నగరిలో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రోజా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్లు క్రియాశీల సభ్యులు ,జేసి.ఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ఆలయ కమిటీ చైర్మన్లు మెంబర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమమే తమ ధ్యేయం..చెవిరెడ్డి లక్ష్మీ

**చంద్రగిరి, మేజర్ న్యూస్** : ప్రతి పల్లెలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేశారని, చంద్రగిరి అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కట్టుబడి శాయశక్తుల చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ పరిధిలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి నియోజక వర్గంలో దాదాపు తొమ్మిది వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం, తుడా నిధులతో వందలాది సీసీ రోడ్లు నిర్మించామన్నారు. గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్ లు, ధ్యాన మందిరాలు, సమావేశ మందిరాలు నిర్మించి పంచాయతీ రూపురేఖలు మార్చామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నాడు నేడు పథకంతో పాఠశాలలో అత్యంత సుందరమైన భవనాలను నిర్మించామన్నారు. చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను



ఆదుకొందని ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో, వరదల సమయంలో, పండగలు వచ్చిన, ప్రజలకు కష్టాలు వచ్చినా వ్యక్తిగతంగా ఆదుకొని చెవిరెడ్డి కుటుంబం ఆదరించిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనబడుతోందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :**ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైందని చంద్రగిరి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరులు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రామచంద్రపురం మండలం నెన్నూరు లోని ము స్లింలు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తామని అన్నారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. ముస్లిం సోదరులు ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, రామచంద్రపురం మండలం ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి,రామచంద్రపురం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భాను కుమార్ రెడ్డి,డివిజనల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, ఎంపీటీసీ రాజేష్, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఐటి యాప్‌లపై అవగాహన

**తిరుపతి మేజర్ న్యూస్:** సువిధ, ఎన్ కోర్, సి – విజిల్, ఈఎస్ఎంఎస్, ఈటిపిబిపిఎస్ ఐటి యాప్ లపై సంబ ంధిత నోడల్ అధికారులకు ఎన్ఐసి వారితో అవగాహన శిక్షణ కార్యక్రమం శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించి కలె క్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్, జెసి ధ్యా న చంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారు ఐటి యాప్ లు రూపొందించి సులభతరంగా ఎన్నికల నిర్వహణ, పర్మిషన్ల మంజూరు, పర్యవేక్షణ కొరకు అందుబాటులో ఉంచా రని, సంబంధిత నోడల్ అధికారులు వాటిపై పూర్తి అవ గాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పెంచల కిషోర్, సంబంధిత నోడల్ అధికారులు, ఎఎస్పి లు రాజేంద్ర, వెంకటేశ్వర్లు, ఎన్ఐసి అడి షనల్డిఐఓ వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

### నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు

## అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

చివరి తేదీ ఏప్రిల్ 25 అని, నామినేషన్లు స్క్రూటినీ ఏప్రిల్ 26 న ఉంటుందని, నామినేషన్ల ఉప సంహరణ 29 ఏప్రిల్, అలాగే పోలింగ్ మే13 న ఉంటుందని, కౌంటింగ్ 4 జూన్ న ఉంటుందని తెలుపుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, ఎన్నికల సంబంధింత స్టాటిక్ సర్వైవలేన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలు ఏర్పాటై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పనిచేస్తున్నాయని తెలిపారు. నామినేషన్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు రెండవ దఫా అవగాహన కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నామని తెలిపారు. నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్, ఎన్నికల యాప్ లపై తదితర ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీలకు గతంలో ట్రైనింగ్ ఇచ్చి ఉన్నారని గుర్తు చేస్తూ సువిధా యాప్ నందు దరఖాస్తు చేసుకున్న వాటిని నిర్దేశిత గడువులోపు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పర్మిషన్లు ఇవ్వడం జరుగుతోందని, తిరస్కరించబడిన వాటిపై అబ్జెక్షన్ ఉన్నచో అప్పుడే వాటిపై సంబంధిత అధికారులతో క్లారిఫై చేసుకోవాలని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఏప్రిల్1 నాటికి 18 సం. లు నిండిన వారు ఈ నెల 14 లోపు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలుపుతూ 25 ఏప్రిల్ నాటికి తుది ఓటరు జాబితా రూపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓ లు ధ్యానచంద్ర, అదితి సింగ్, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, చంద్రముని, నరసింహులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృదిద్ధి తెలుగుదేశం పార్టీ తోనే

ఈ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు తెలియజేశారు, కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలిగే పండుగే రంజాన్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ము స్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. శ్రీకాళహస్తిలో మైనారిటీలకు అనేక అభివృద్ధి పథకాలు షాది మహల్, మత ప్రార్థనలకు అనువైన చోట్లు, అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే, దక్కుతుందన్నారు, ముస్లిం సోదరులంతా స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని, రానున్న ఎన్నికల్లో ఓడించడానికి సంసిద్ధంగా ఉన్నారని, ముస్లిం సోదరులు తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు తాను దాసోహమై, ఈ పర్యాయం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గెలిచిన వెంటనే ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి అండగా ఉంటామని తెలియజేశారు.

## నిబంధనలతో ఎన్నికల విధులు నిర్వహించాలి

అందరూ చక్కగా నిర్వహించి విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల కమిషనర్ నిబంధనల మేరకు ఇప్పటికే పలు రకాల బృందాలను ఏర్పాటు చేశామని, వారి వారి విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని చెప్పారు. ఆయా బృందాల తనిఖీలు నిర్వహించిన రిపోర్ట్ ను వెంటనే అధికారులకు అందజేయాలని, వీడియో లు స్పష్టంగా తీసి పంపాలన్నారు. మీరు తనిఖీలు చేసే సమయంలో ప్రూఫ్ లు ఖచ్చితంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు తనిఖీలలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. విధుల్లో అజాగ్రత్తగా వ్యవహరిస్తే కటినచర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య,డీ.ఎస్.పి సురేంద్ర రెడ్డి, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, సి.ఐ.లు, వివిధ బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథికి మరో సారి పట్టం కడదాం

జగనన్న కు మరోసారి పట్టం కట్టాలని, అందుకు చంద్రగిరిలో తన అన్నయ్య మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించి గజ మాలతో సత్కరించారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును స్థానిక జనం గుర్తు చేసుకుని మోహిత్ ను ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో కోలాహలంగా
# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు కోలా ఆనంద్ తదితరులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జె. పి. నడ్డా ఆదేశాలుతో 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో ఘనంగా శ్రీకాళహస్తి పట్టణం భేరివారి మండపం వద్ద బిజెపి దినోత్సవం కార్యక్రమం సందర్భంగా భారత మాతా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయల యొక్క చిత్ర పటాలకు పూల మాలలు వేసి కోలా ఆనంద్ పుష్పాంజలి అర్పించారు. తదుపరి భేరి వారి మండపం కూడలల్లో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించి కార్యకర్తలకు, నాయకులకు పట్టణ ప్రజలకు స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేస్తూ అతి ఉత్సాహంగా ఆనందాన్ని పంచుకొంటూ బీజపీ అభిమానులు భారీ నినాదాలుతో పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో బజార్ వీధి, తేరు వీధి, నెహ్రూ రోడ్ మరియు నగరి వీధులలో కార్యకర్తలు, నాయకులు అభి మానులతో కలసి ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేయడంతో పాటు పట్టణ ప్రజలు కూడా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆనందో త్సవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీగా ఎదిగి దేశం కోసం, ధర్మం కోసం, దేశ రక్షణ కోసం, దేశ అభివృద్ధి కోసం, అవినీతి రహిత సమాజం కోసం ఏర్పడిన ఏకైక రాజకీయ పార్టీ యే భారతీయ జనతా పార్టీ అని కోలా ఆనంద్ గితాబు ఇచ్చారు. అటువంటి పవిత్రమైన పార్టీలో మేమంతా కా ర్యకర్తలుగా పార్టీ కోసం పని చేయడం పూర్వజన్మ సు కృతమని ఆనందం వ్యక్తం చేస్తు భారతీయ జనతా పార్టీ ని పవిత్రమైన పార్టీగా కొనియాడారు. భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశంలోని పేద లు, మహిళలు, రైతులు యువకులు అభివృద్ధి కోసం అ హర్నిశలు కృషి చేస్తున్న పార్టీయే భారతీయ జనతా పార్టీ అని రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రటర, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళా గారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అ మ్మపాలెం రమణా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గో పాల్, మహిళమోర్చా నాయకురాలు శైలజ, శ్రీమతి ఉ మ సింగ్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కునాటి నాగరాజు, వేడం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిలు మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కోనేటి అ య్యప్ప, పోలి సత్యనారాయణ, జి. వి ఆమర్నాథ్, ఇమ్మి డిశెట్టి మోహన్, ధర్మయ్య యాదవ్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, చెందు రాయల్, పెద్దదాసరి శివారె డ్డి, శ్రీధర్, నాగమల్లి గోపి, ఆనంతయ్య, పసుపులేటి మురళి, కేతి నేని బాలాజీ, మోదుగుల నాగరాజు, కన్నా వెంకటే శ్వ ర్లు, పెద్దపాలెం రవి అచ్చారి, చొక్కాని రవి చంద్ర, వి స్తారక్ మొరవనేని శ్రీకాంత్, రాజనేల, సింగ మాల కు మార్, లింగాబత్తిన గోపాల్, మన్నసముద్రం చె ంగల్రా య రెడ్డి, మల్లికా, సుశీలమ్మ, జి. యతీశ్, తానికొండ్ల బరత్, పుచ్చకాయల రమేష్, సజ్జా హరీష్, కోలా ము రళి, తిరువీధుల రాజా, సుబ్రమణ్యం రాజు, టి. చెంగ ల్రాయ రెడ్డి, టి. చెంచురెడ్డి, కాశీ రాజనాల, శ్రీమతి హేమ సురా బిందు కుమార్, షేక్ అబ్దుల్లా, నా ని, సాయి, తుమ్మిల్లా ఖాన్, జె. రాజా కార్య కర్తలు, పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకి ఓటు వేసి
## బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి - బొజ్జల రిషితా రెడ్డి



ఓట్లను అభ్యర్థిస్తున్న బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం, గోపాలపురం, రామాపురం, ఇసుక తాగేలి గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ - జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి గోపాలపురం, రామాపురం, ఇసుక తాగేలి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనివార్య కారణాల వల్ల ఐఎన్‌టియుసి కార్యవర్గ సమావేశం రద్దు..
### లేబూరు రత్నకుమార్

**తిరుపతి మంగళం, మేజర్‌న్యూస్:**తిరుపతి చిత్తూరు అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు లేబూరు రత్నకుమార్ అధ్యక్షతన ఉగాది పురస్కరించుకొని ఏప్రిల్ 7వ తారీఖున ఆదివారం కార్యవర్గ సమావేశం, డైరీ ఆవిష్కరణ జరగాల్సి ఉండవలసింది, కానీ ఆనీవార్య కారణాల వలన వాయిదా వేయడమైనది ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జరగబోవు రాష్ట్ర ఎన్నికల్లో సమర్ధవంతమైన నాయకుల్ని ఎన్నుకోవాలని కార్మిక సోదరులకు సూచించడం జరిగింది. హిందువులకు ఉగాది, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, బెంగళూరుకి చెందిన చక్రవర్రి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టిన రోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన
### వెదురుకుప్పం, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని మండలంలో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో వరప్రసాద్ ఆధ్వర్యంలో మారేపల్లి పోలింగ్ కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. అన్ని వసతులు ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మహేశ్వ ర రావు, ఈ ఓపిఆర్డి పురుషోత్తం, పెరుమాళ్ళపల్లి డి డి ఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

## పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్సీ కంచర్ల



విద్యార్థినిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల

**కుప్పం, మేజర్‌న్యూస్** :ద్రావిడ విశ్వవిద్యాలయంలో చదు వుతున్న విద్యార్థి బాబు పాముకాటుకు గురికాగా చికిత్స పొందుతున్న బాబును శుక్రవారం టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం వచ్చాక అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, అందుకు ఉదాహరణ ద్రావిడ విశ్వవిద్యాలయం అ న్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ద్రావిడ విశ్వవిద్యాలయంలో వేల పదిమంది విద్యార్థులతో కళకళలాడిందన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితులు కూడా ఈప్రభుత్వం లేదన్నారు. వర్సిటీ హాస్టల్ భవనంలోకి పాము వచ్చి విద్యార్థిని కరిచిన అక్కడ సిబ్బంది పట్టించు కోకపోవడంతో తోటి విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారన్నారు. విద్యార్థి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన బాబు అనే విద్యార్థికి ఏదైనా జరగరానిది జరిగి ఉంటే ఎవరు బాధ్యత తీసుకునే వారిని ప్రశ్నించారు. పా ము కలిసినట్టు బయటకు చెబితే మార్కులు కట్ చేస్తామంటూ వార్డెన్ బెదిరిస్తున్నట్లు విద్యార్థి తెలిపారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే వర్సిటీకి పూర్వ వైభవం తీసుకొస్తామని ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు తెలిపారు.

## శ్రీవారి భక్తులకు
# శంకర్ యాదవ్ తాగునీరు పంపిణీ




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శంకర్‌యాదవ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**

వేసవి కాలాన్ని పురస్కరించుకొని శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు, నగరంలోని పేదల దాహార్తిని తీర్చడానికి హెల్త్ ఎడ్యుకేషన్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ (హెడ్స్) వ్యవస్థాపక అధ్యక్షులు, అఖిల భారత యువజన యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ యాదవ్ ఆధ్వ ర్యంలో శనివారం చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. నగరంలోని నాలుగు ప్రధాన కూ డళ్ళ వద్ద ఏర్పాటుచేసిన తాగునీటి సౌకర్యాలకు శ్రీవారి భక్తులు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి ఏటా వేసవి కాలంలో శ్రీవారి భక్తులకు నగర ప్రజలకు మంచినీటిని హెడ్స్ ఆధ్వర్యంలో అందజేస్తున్న విష యాన్ని గుర్తు చేశారు. వీటితోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలను సంస్థ నిర్వహించడం జరుగుతుందని అలాగే పేదవారిని ఆర్థికంగా సామాజికంగా రాజకీయ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందం శ్రేయోభిలాషులు శంకర్ యాదవ్ సేన ముని శేఖర్ రాయల్ మధుసూదన్ యాదవ్ భూపతి ప్రకాష్ కృష్ణ రాయల్ శివకుమార్ హరి కొండమ్మ రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



వైయస్సార్ పార్టీలో చేరుతున్న టిడిపి కార్యకర్తలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సర్పంచ్ చెంగలరాజు ఆధ్వర్యంలో శ్రీపవిత్ర రెడ్డి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరినవారు జే. చెంగముని రాజు, సురేష్, దాశరాజు,లక్ష్మణ రాజు,ఎరమ్మ రాజు ,నంద రాజు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ప్రజలకు అందజేస్తున్న జగనన్న పాలనకు ఆకర్షితులమై అలాగే శ్రీకాళహస్తిలో ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడు బియ్యపు మధుసూదన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మా వంతు సాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి కిషోర్ రెడ్డి,జే.జనార్దన్ రాజు,గోపి యాదవ్,మధు రాజు,మని రాజు,చెలమ్మ రాజు,మునికృష్ణం రాజు,మురళి రాజు,భాస్కర్ రాజు,సుబ్బరాజు,జి.చెంగల రాజు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగ శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ
### కార్వేటినగరం, మేజర్‌న్యూస్

కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధ గుంట వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో శనివారం శనివారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీఎంఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఒక్కరోజు అంబలి,మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు.



మజ్జిగ ప్యాకెట్లను అందచేస్తున్న దృశ్యం

**చిట్టమూరు మేజర్ న్యూస్:**చిట్టమూరు మండలం కొత్తగుంటలోని తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఒక్కరోజు మజ్జిగ, అంబలి చలివేంద్రాన్ని శనివారం నిర్వహించారు.చిట్టమూరు మండల కార్యాలయ సముదాయాలు, వాకాడు,కోట,సూళ్లూరుపేట పరి సర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న ప్రజలు, ప్రయాణికులకు కొత్తగుంట కూడలి ప్రాంతం కావడంతో వేసవి సందర్భంగా ఒక్కరోజు మజ్జిగ,అంబలి చలివేంద్రాన్నిటిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో ఏటా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఉదయం నుండి సాయంత్రం వరకు మజ్జిగ,అంబలి పంపిణీ చేపట్టామన్నారు.వేసవి దృష్ట్యా పాఠశాల,కళాశాల లోని 600 మంది విద్యార్థులు,ఉపాధ్యాయులకు ఐస్ క్రీంలు, శీతలపానీయాలను అందజేశామన్నారు.విద్యార్థులకు సామాజిక స్పృహ,సేవా కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకుని, అలవరచుకోవాలన్న ఉద్దేశంతో మజ్జిగ, అంబలి పంపిణీ కార్యక్రమాన్ని విద్యార్థులతో చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ ఆశా సీనయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్**

పూణేకు చెందిన బిగాస్ ఆటోమొబైల్స్ ఎండి హేమంత్ కాంద్రా, ఉపాధ్యక్షుడు సతీ సెట్టితో కలిసి శనివారం టీటీడీకి రూ. 1.50 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందజేశారు.శ్రీవారి ఆలయం ఎదుట పూజలు నిర్వహించి ద్విచక్రవాహనం తాళాలను టీటీడీ రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



స్కూటీని అందచేస్తున్న దృశ్యం

## ఎన్నికల విధులలో అలసత్వం వద్దు : డిఆర్ఓ పుల్లయ్య



సూచనలు ఇస్తున్న డీఆర్వో పుల్లయ్య

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ కొత్త స్పందన హాల్ నందు 2024 ఎన్నికల కు సంబందించి ఏర్పాటు చేసిన ఎలక్షన్స్ కంట్రోల్ రోమ్ ను శనివారం ఉదయం డి ఆర్ ఓ. బి.పుల్లయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ 2024 ఎన్నికల కు సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులతో పాటుగా వారికి కేటాయించిన సిబ్బంది ఎలక్షన్స్ కంట్రోల్ రూమ్ నందు 24 / 7 షిఫ్టుల వారిగా విధులు నిర్వహించాలని సంబందితా నోడల్ ఆఫీసుర్లు ను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అములలోకి వచ్చిందని,ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి టిమ్స్ కు సంబంధించి ఇప్పటి వరకు అన్ని రకాల వివరాలను సిద్ధంగా ఉంచుకోవలన్నారు.అంతకు ముందు వివిధ టీమ్ నోడల్ అధికారుల వారిగా పరిశీలించి కంప్యూటర్స్ సిస్టమ్స్ ను ఇంకా ఎవరైనా ఏర్పాటు చేసుకోకుంటే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, జేసి, డిఆర్ఓ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేయడం జరుగుతుందని, ఆ సమయంలో డ్యూటీ లో ఉండవలసిన అధికారి లేదా సిబ్బంది డ్యూటీ లో లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.కంట్రోల్ రూమ్ నందు వివిధ రకాల టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు సహాయక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో పని చేస్తే విజయం మనదే : చేవూరు విజయమోహన్ రెడ్డి



మాట్లాడుతున్న విజయమోహన్ రెడ్డి

**గూడూరు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ స్థాయిలో నాయకులు వివిధ కమిటీలు సమన్వయంతో విజయం మనదేనని వైఎస్సార్ సిపి సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ సచివాలయ కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మేరుగ మురళీధర్ పాల్గొన్నారు. ఈ విస్తృత సమావేశంలో మురళీధర్ మాట్లాడుతూ విజయం కోసం సచివాలయ కన్వీనర్లు, బూతు కమిటీలు, గృహ సారుదులు మరియు స్థానిక నా యకులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. చేవూరు విజయమోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలతో విద్య , వైద్యం లో తీసుకొచ్చిన సమూల మార్పులు ప్రజలకు తెలియచేయాలన్నారు. పార్టీ గెలుపు కోసం దిశ నిర్దేశం చేయటం మరియు బూత్ కమిటల నిర్యాహణ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూ డూరు పట్టణ సచివాలయ జే సి ఎస్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి పట్టణ సచివాలయ కన్వీనర్ కాంద్ర నారాయణరెడ్డి మగ్దూమ్ భాయ్, దాసరి వెంకటేశ్వర్లు, అజీజ్ ఖాన్, జలీల్ బాయ్, బాబు, విజయ్ కిషోర్ రెడ్డి, కనుమూరు సుప్రి య రెడ్డి, అన్నం మురళి, మల్లికార్జున అల్తాఫ్ వెంకటేశ్వర్లు కిషోర్ రెడ్డి, బాలిబోయిన రమేష్, షంషేర్, చింతంరెడ్డి సురేష్ రెడ్డి, కాలేశా తదితరులు పాల్గొన్నారు.

## మఠం వీరబద్ర స్వామి ఆలయంలో మండల అభిషేకం పూజలు

**దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**కెవిబిపురం మండలం మఠం గ్రామంలో వీరబద్ర స్వామి ఆలయంలో మండల అభి షేకం కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మఠం గ్రామం ప్రజలు స్వాగతం పలికి వీరభద్ర స్వామి మండల అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మఠం గ్రామం ప్రజలు రాజేంద్ర, చెంగయ్య, మురళి, వేణు, మునస్వామ్, నాగార్జున, మరియు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వీరభద్ర స్వామి పూజలో పాల్గొన్న దేవస్థానం చైర్మన్

## ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం : గాలి భాను ప్రకాష్



గాలి బానుప్రకాష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :**నగరి నియోజకవర్గంలోని పలు మండలాల్లో వైసీపీ ప్రభుత్వం నుంచి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీలోకి వైఎస్ఆర్సిపి శ్రేణులు వందల సంఖ్యలో పార్టీ నాయకత్వాన్ని గాలి భాను ప్రకాష్ వ్యక్తిత్వాన్ని చూసి పార్టీలోకి విచ్చేస్తున్న యువకులకు మహిళలకు పెద్దలకు భాను ప్రకాష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు. శనివారం వడమాల పేట మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో వైఎస్ఆర్సిపి నుంచి టీడీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా గాలిబాను ప్రకాష్ ను గజమాలతో సత్కరించి గ్రామాల్లోకి ఆహ్వానించారు. పడమర పేట మండలంలోని ఏనమల పాలెం దళితవాడకు చెందిన 25 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి రాగా, జిహెచ్ పురం దళితవాడ నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు 30 మంది టిడిపిలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి గాలి బాలు ప్రకాష్ ఆహ్వానించారు. అంతేకాకుండా వనమాల పేట మేజర్ పంచాయతీలో వైసీపీ నుంచి టిడిపిలోకి 50 మంది యువకులు బాలు ఆధ్వర్యంలో టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మరింత సుపరిపాలనకు దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖ సినీ దర్శకుడు రవి బాబు



శ్రీవారిని దర్శించుకున్న రవిబాబు

**తిరుమల,మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ప్రముఖ సినీ దర్శకుడు రవి బాబు దర్శించుకున్నారు.శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల దర్శకుడు రవి బాబు మీడియాతో మాట్లాడుతూ సినిమా పూర్తి అయిన అనంతరం శ్రీవారిని దర్శించుకోవడం అనవాయితీగా వస్తోందన్నారు. కోవిడ్ అనంతరం సినిమా పూర్తి అయ్యాక తిరుమలకు రావడం తగ్గిందని..గత నెల రెండు సినిమాలు పూర్తి అయ్యాయన్నారు. మా ఆవిడ తిట్టడంతో మళ్లీ తిరుమలకు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నానని క్షమాత్కరించారు. వాషింగ్ మిషన్, రష్ అనే సినిమాలు విడుదల కానున్నాయని తెలిపారు. అవును 3 తీయాలంటే సినిమా హీరోయిన్ పూర్ణకు పెళ్లి అయిపోయిందని జోకులు విసిరారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడండి

**సర్జన్ ఆఫ్ ఇండియా వైద్యులు పిలుపు**




రక్తదానం చేస్తున్న వైద్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రక్తదానంతో ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రణాలు కాపాడచ్చని ఎస్ వి వైద్య కళాశాల అసోసియేషన్ ఆఫ్ సర్జన్ ఆఫ్ ఇండియా డాక్టర్ పివి రమణ మూర్తి అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా వారి పిలుపు మేరకు శనివారం ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి రుయా అదనపు వైద్య విద్య సంచాలకులు సూపరిటెండెంట్ డాక్టర్ జి. రవి ప్రభు ఆధ్వర్యంలో రక్త నిధి కేంద్రంలో వైద్యులు వైద్య అధికారులు రక్తదానం చేశారు. దాదాపు 35 నుండి 45 యూనిట్లు రక్తం, రుయా ఆసుపత్రి రక్తనిధికి ఉచితంగా అందించారు. రక్తదానం చేసిన వైద్యాధికారులకు రుయా రక్త నిధి అధికారులు ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి ఏ.ఆర్.ఎం.ఓ, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సోమశేఖరయ్య, డాక్టర్ ప్రవీణ్, మల్లికార్జున, శేఖర్ యాదవ్, ధరణిధర్, ఎస్వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స



ఆఫరేషన్ చేస్తున్న దృశ్యం

కుప్పం, మేజర్ న్యూస్:కుప్పం పట్టణంలోని, బైపాస్ రోడ్డు, కమత మూరు క్రాస్ లో ఉన్న కె.సి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స ను విజవంతంగా నిర్వహించినట్లు కెసి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మంజు నాథ్ ,డాక్టర్ బాలాజీ లు తెలిపారు. రామ కుప్పం మండలానికి చెందిన సుమారు 45 సంవత్సరాల వయసు గల స్త్రీ గొంతులో కణతితో ఇబ్బంది పడుతూ హాస్పిటల్‌ను సంప్రదించారని ,హాస్పిటల్ నందు రేడియాలజిస్ట్ డాక్టర్ చైతన్య కృష్ణ అత్యాధునికమైన సి టీ ఆంజియోగ్రామ్ ద్వారా క్యారోటిడ్ ట్యూమర్ గా నిర్ధారించినట్లు తెలిపారు. వాస్కులర్ సర్జన్ సహాయంతో డాక్టర్ బాలాజీ, సర్జన్ మరియు అనేస్తిసియన్ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో శస్త్రచకిత్స చేసి కణితను తొలిగించినట్లు వారు తెలి పారు.బెంగళూరు లాంటి సిటీలలో పెద్ద పెద్ద కార్పొరేట్ హా స్పిటల్లలో జరిగే ఇలాంటి క్లిష్టకరమై శస్త్రచికత్స మన కుప్పంలో అ తి 1.300జీఎంఎస్ తక్కువ ఖర్చుతో మన కె.సి మల్టీ హాస్పిటల్ నందు విజయవంతంగా జరిగినందుకు హాస్పిటల్ ఎం.డీ డా క్టర్..మంజునాథ్ ఆనందం వ్యక్తం చేశారు.



# వేద భాషలను పరిరక్షించాలి

## : పండితుల పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసే వేదాలను పరిరక్షించి వాటిలోని సారాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం కులపతులు పిలుపునిచ్చారు. టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో శనివారం కంచి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతి స్వామి ఆదేశాల మేరకు వేద ఋషి విద్యాలయ కులపతులు ఆచార్య రాణీ సదాశివమూర్తి " వైదిక సంప్రదాయ పరిరక్షణే సాయణాదీనాం భాష్యకారాణాం వైశిష్ట్యం" అనే శీర్షికతో వేద భాష్య విభాగం ద్వారా పండిత సదస్స నిర్వహించారు. ఈ సదస్సుకు దేశ నలుమూలల నుంచి 35 మంది వేదశాస్త్ర, వేదభాష్య, పండితులు, ఐదుగురు పీహెచ్డీ స్కాలర్స్ ఆన్లైన్ ద్వారా హాజరయ్యారు. ముందుగా ఋగ్వేద భాష్యం, కృష్ణ యజుర్వేద, తదుపరిశుక్ల యజుర్వేద, చివరిగా అధర్వవేదభాష్యం 4నాలుగు వేదాలకు సంబంధించిన పండితులు ఆయా వేదాలలోని వైశిష్ట్యాన్ని, వేద భాష్య కారులైన సాయిణాచార్యులు మొదలైన భాష్య కారుల భాష్య శైలిని వైశిష్ట్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కులపతులు ఆచార్య రాణీ సదాశివమూర్తి మాట్లాడుతూ సనాతన ధర్మం వైదిక సాంప్రదాయం పరిరక్షించాలంటే శ్రీమత్సాయణులు వేదభాష్యకారులచే రచింపబడిన భాష్య గ్రంథములను రక్షించి వాటి వైశిష్ట్యాన్ని యావత్ ప్రపంచానికి అందజేయాలన్నారు. వేదభాష్యాలను చదివే విద్యార్థులను ప్రోత్సహించి ప్రచారం కల్పించాలని తెలిపారు. బ్రహ్మశ్రీ గోలి సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ పండితులు తెలిపిన అమూల్యమైన విషయాలను పుస్తక రూపంగా ప్రచురించాలన్నారు. ఆచార్య గోవింద త్రిపాఠీ ప్రసంగిస్తూ అతి తక్కువ సమయంలోనే భారతదేశం నలుమూలల నుంచి జార్ఖండ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పండితులను అంతర్జాల మాధ్యమం, ప్రత్యక్షంగా పిలిపించి సదస్సును చేయుట ప్రశంసనీయమైన విషయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేదభాష్య విభాగసంకాయ ప్రముఖులు ప్రవా రామకృష్ణ సోమయాజి, అధ్యాపకులు శ్రీనాథాచార్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సకాలంలో ఎన్నికల అధికారులు నివేదికలు పంపాలి

## - నియోజక బృందాలు అప్రమత్తంగా పనిచేయాలి
## - కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎన్నికల కమిషన్ సూచించిన నిర్దేశిత ప్రొఫార్మాలలో ఎప్పటికప్పుడు సంబంధిత నిర్దేశిత ఎన్నికల అధికారులు సకాలంలో పంపాల్సి ఉంటుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లేకుండా పర్యవేక్షించాలని, ఎన్నికల విధుల వివిధ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు అసెంబ్లీ నియోజక వర్గ ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలతో సంబంధిత అధికారులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ తదితర ఎన్నికల ఏర్పాట్ల సన్నద్ధత పై, కౌంటింగ్ ఏర్పాట్లపై రోజు వారీగా నివేదికలు సమర్పించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎలక్టోరల్ రోల్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహనతో బాధ్యతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలని తెలిపారు. అలాగే ఆర్‌ఓలు వారి నియోజక వర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సమాయత్తంగా అన్ని చర్యలు చేపట్టాలని, ఎన్నికల కమిషన్ సూచించిన నిర్దేశిత ప్రొఫార్మా లో నామినేషన్ వివరాల రోజువారీ నివేదికలు, పోలింగ్ నివేదికలు తదితరాల వివరాలను సకాలంలో పంపాల్సి ఉంటుందని తెలిపారు. స్టాటిక్ సర్వైవలెన్స్ టీమ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సీజ్ చేసిన నగదు తదితర వివరాల నివేదికలు పోలీస్ అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లు, జిల్లా ఎక్స్‌పెండీచర్ నోడల్ అధికారి సమన్వయంతో ఒకే రకమైన నివేదిక ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్‌ఓ లు నియోజక వర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు లే



కుండా పక్కాగా పర్యవేక్షించాలని, సి - విజిల్ ఫిర్యాదులు 100 నిమిషాల్లో పరిష్కరించడం అప్రమత్తంగా కొనసాగించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై అధికారుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా జెసి ఈఆర్‌ఓ వెంకటగిరి ధ్యానచంద్ర, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్, ఈఆర్‌ఓ తిరుపతి అదితి సింగ్, డిఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు కిరణ్ కుమార్, నిషాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, చంద్రముని, నరసింహులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి ఆర్టీసీ డిపోను పరిశీలించిన డీపీటీఓ

**తిరుపతి రవాణా, మేజర్‌న్యూస్:** తిరుపతి డిపో గ్యారేజ్‌ను శనివారం డీపీటీఓ చంగల్ రెడ్డి సందర్శించారు. కొత్తగా డిపో కేటాయించిన అల్ట్రా డీలక్స్ బస్సును వాటి యందు ఉన్న సౌకర్యాలను ఆర్టీసీ ఆర్‌ఎం చంగల్డ్డి, పరిశీలించారు. డిపో నందు గ్యారేజ్ డ్రైవర్ కండక్టర్ సిబ్బందితో సమీక్ష ఏర్పాటు చేసి, సదరు సమీక్షలో డ్రైవర్ కండక్టర్ గ్యారేజ్ సిబ్బందికి రానున్న వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ నుండి తమను తాము రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేయబడిన ఓఆర్‌ఎస్ పాకెట్స్ ను పంచి పెట్టారు. తదుపరి ప్రస్తుతం మార్చి 16 నుండి ఎన్నికల ప్రవర్తనాలు నియమావళి అమల్లో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏఏ చర్యలు ఉల్లంఘనల కిందకు వస్తాయో వాటిని తెలియజేసి కోడ్ను అనుసరిస్తూ ప్రవర్తించే విధంగా అందరికీ తెలియజేసి ఉన్నారు..అదేవిధంగా సెక్యూరిటీ బ్రాంచ్ ను సందర్శించి అక్కడ సెక్యూరిటీ సిబ్బందిచే ఎన్నికల కోడ్ నిబంధనలు, వాటిని అనుసరించడానికి ఏర్పాటు చేసుకున్న విధివిధానాలను సరిగా అమలు అవుతున్నాయో లేవో ఒకసారి పరిశీలించి తగు సూచనలు ఆయన చేశారు.



# వెదురుకుప్పాన్ని తిరుపతి జిల్లాలో చేర్పిస్తాం

## - టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్
## - పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు టీడీపీలో చేరిక
## - థామస్‌కు గజమాలతో సత్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురు కుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్పించకుండా డిప్యూటీ సీఎం నాటకాలు ఆడి మండల ప్రజలను మోసం చేశారని తెలుగుదేశం ప్రభుత్వం అధికారాన్ని చేపట్టగానే మొదటగా వెదురుకుప్పంను తిరుపతి జిల్లాలో చేర్పిస్తానని గంగాధర నెల్లూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ యువకులకు భరోసా ఇచ్చారు. శనివారం వెదురుకుప్పంలో టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ మన ఇంటికి మన తామస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రచార భాగంలో పలువురు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరి కండువాలు కప్పుకున్నారు. ఈ క్రమంలో తామస్ మాట్లాడుతూ నాసిరకం మద్యంతో వైసిపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని ఆయన మండిపడ్డారు. రోడ్డుపై మద్యాన్ని పారబోసి నినాదాలు చేశారు. నాసిరకం మద్యం తాగి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఎక్సైజ్ మంత్రిగా నారాయణస్వామి చలించడంలేదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారాన్ని చేపట్టగానే నాసిరకం మద్యంపై విచారణ చేయించి నాసిరకం తేలగానే నారాయణస్వామిని జైలుకు పంపడం తధ్యమన్నారు. వెదురుకుప్పం మండలంలో రోడ్ల అధ్వానంగా ఉన్నాయని, పచ్చికాపలం



గజమాలతో థామస్‌ను సత్కరిస్తున్న తెలుగు యువత



వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి

నుండి కొత్త పల్లి మిట్ట వరకు డబుల్ రోడ్డు వేయడానికి రెండవ సంతకం చేయనున్నట్లు థామస్ పేర్కొన్నారు. వెదురుకుప్పం మండలం వైసీపీకి కంచుకోట గా ఉందని చెప్పేవారిని కానీ ఇక్కడ ప్రజల ఉత్సాహం చూస్తుంటే తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ లభిస్తుందని ఆయన అన్నారు. మండలంలో ప్రజలు నారాయణస్వామి పై విరక్తిని పెంచుకున్నారని, ఆయన ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నిరుద్యోగులను ఆదుకోవడానికి తాను శాసనసభ్యులుగా ఎన్నికైన వెంటనే పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఆదుకుంటానని, దీనికి యువత సహాయ సహకారాలు అందించాలన్నారు. యువత అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషదాయకమన్నారు. వారికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మీరు గెలిచినట్లేనని, వైసిపి వారు చేస్తున్న అసత్య ప్రచారాలను పట్టించుకోరాదని తెలిపారు. అనంతరం క్రేన్ సహాయంతో గజమాలతో థామస్‌ను క్లస్టర్ ఇంచార్జ మోహన మురళి ఆధ్వర్యంలో యువత సత్కరించారు. యువత తరపున రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి బండి పరమేశ్వర్ రెడ్డి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందని థామస్ అన్నారు. కార్యక్రమంలో జీడి నెల్లూరు జనసేన ఇన్‌చార్జ యుగంధర్, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ మోహన మురళి, యువత, తెలుగు తమ్ముళ్లు జన సైనికులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జనసేనకు బలిజసేన సంపూర్ణ మద్దతు

## - బలిజసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి బలిగిసేన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బలిజసేన నాయకులతో గ్లాజు గ్లాసు నమూనాలను ప్రదర్శించి ఆయన మాట్లాడారు. రాయలసీమలో ఉన్న ఏకైక ఎమ్మెల్యే బలిజ అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు ప్రజలు తమ అమూల్యమైన గాజు గ్లాస్ పై ముద్రించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో చేసింది ఏమీ లేదని, మాటల్లో మాత్రం మేకపోతో ఘంబీర్యన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ప్రజలు వైసీపీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ప్రభుత్వమే రావాలని బలంగా ప్రజలు కోరుతుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఆకాంక్షను నెరవేర్చేందుకు జనసేన అధినేత అండగా ఉంటారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా బలిజలు మొత్తం జనసేనకే పూర్తి మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. తిరుమల బలిజసేన అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ తిరుమలలో స్థానికులకు స్వాతంత్రం లేదని అరణి శ్రీనివాసులుతోనే తిరుపతిలలో స్వాతంత్రం తిరిగి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజసేన నాయకులు బెల్లంకొండ సురేష్, హరిప్రసాద్, బండ్ల లక్ష్మి పతి, హరీష్, బాసికర్ల రఘు, మురళి, రామారావు, సుధా పాల్గొన్నారు.



## జీడి నెల్లూరును మరింత అభివృద్ధి చేస్తా



ప్రచార కార్యక్రమంలో వైసిపి అభ్యర్థి కృపా లక్ష్మి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని తన తండ్రి నారాయణ స్వామి చేసిన అభివృద్ధితోపాటు మరింత అభివృద్ధికి పాటుపడతానని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి అన్నారు. శనివారం వెదురుకుప్పం మండలంలోని ప్రత్యేకఫలం సచివాలయం పరిధిలో పలు గ్రామాల్లో రెండవ రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను కొనసాగించడానికి, మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడానికి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. జీడి నెల్లూరులో తనను గెలిపించి శాసనసభకు పంపించాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో కృపాలక్ష్మికి అపూర్వ ఆదరణ లభించింది. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్ర రెడ్డి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని లద్దిగం పంచాయతీలో పుంగనూరు నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈసారి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి, యువ నాయకులు ప్రదీప్ రాజు, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని, చౌడేపల్లి సచివాలయం. 1,2, చారాల గ్రామ పంచాయతీ, పరికి దొన గ్రామ పంచాయతీకి చెందిన వలంటీర్లు సుమారు 50 మంది అందరూ కలసి కట్టుగా రాజీ నామా చేశారు. తమ రాజీనామా పత్రా లను చౌడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివప్రసాద్‌కు సమర్పించినట్లు వారు తెల్పారు. మేమందరకలసి పుంగనూరు నియోజక వర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంట్ నియోజక వర్గంలో పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, ఆంధ్రప్రదేశ్‌లో వైకాపాను గెలిపించుకోవడానికి, జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి సైనికుల్లా పనిచేస్తామన్నారు.

## గూడలి సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడలిలోని కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు కార్తీక్ స్వామి ఆధ్వర్యంలో ధ్వజస్తంభానికి పూజలు చేశారు. మహాన్యాస రుద్రాభిషేకాలు, కొడి వస్త్రములు ఇచ్చి పగలు గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారికి హెూమాలు నిర్వహించారు.

## అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 14 సంవత్స రాల బాలుడి అనమానాస్పస్థితిలో మృతి చెందడం కలకలం రేపుతోంది. వివరా లిలా ఉన్నాయి. విన్నమాలకు చెందిన కొడకల వెంకటయ్య కొడుకు కొడకల. భావేష్ (14సం)గా స్థానికులు గుర్తిం చారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాసిన భావేష్ ఇంతలోనే మృతి చెందడం తో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ముఖంపై రాళ్లతో కొట్టి చంపేసినట్లు ఆనవాలు ఉండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. వివరాలు తెలియాల్సి ఉంది.

# చిన్నారికి ప్రాణం పోసిన అంకుర వైద్యులు

**- మెట్రో నగరాలకు దీటుగా వైద్య సేవలు**

**- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వంశీ**



వైద్యం అందుకున్న చిన్నారి తల్లిదండ్రులతో అంకుర వైద్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అంకుర ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో తీవ్రమైన నిమోనియా ఊపిరితిత్తుల రక్త స్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రెండు సంవత్సరాల 8 నెలలు పాపకు మెట్రో నగరాలకు దీటుగా అంకుర హాస్పిటల్ వైద్యులు చిన్నారికి ప్రాణం పోసినట్లు ఆ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వంశీ తెలిపారు. శనివారం అంకుర హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిన్నారి వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. కడప జిల్లా రైల్వే కోడూరు కొర్లగుంటకు చెందిన చిన్నారి నిహాస్విని మార్చి 20వ తేదీన చిన్నారి స్నేహస్విని న్యూమోనియా, ఊపిరితిత్తుల్లో రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో అంకుర హాస్పిటల్ కు రావడం జరిగిందన్నారు. వెంటనే నిహాస్వినిని పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ బృందంలోని వైద్యులు వంశీ, పృధ్వి, దినేష్, రామ్మోహన్ లు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. వెంటనే చిన్నారికి హై ఫ్రీక్వెన్సీ ఓసిలెటరీ వెంటిలేషన్ ను ఏర్పాటు చేసి పీడియాట్రిషన్ బృందం నిరంతరం పర్యవేక్షణ కొనసాగించిందన్నారు. దీని ఫలితంగా నిహాస్విని ఎదుర్కొంటున్న తీవ్ర మూత్రపిండ వైఫల్యాలను అభివృద్ధి చేస్తూ శరీరంలోని బహుళ అవయవాలను పనిచేయడం ప్రారంభమైందన్నారు. నాలుగు నుంచి ఐదు రోజుల పాటు హెచ్ఎఫ్ఓవీలో ఉంచి జాగ్రత్తగా వెంటిలేషన్ పై చిన్నారిని పర్యవేక్షిస్తూ కన్వెన్షనల్ అండ్ నాన్ ఇన్వసివ్ వెంటిలేటర్ సపోర్టుతో చిన్నారిని పూర్తి ఆరోగ్యవంతురాలని చేయగలిగామన్నారు. అంకుర హాస్పిటల్ లో నిష్ణాతులైన నైపుణ్యత కలిగిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టుల బృందం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి సకాలంలో చికిత్సలు అందించి వారి ప్రాణాలను కాపాడుతున్నార న్నారు. అంకుర హాస్పిటల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి త్వరలో సిఆర్ఆర్ టిని ప్రారంభించి తద్వారా పీడియాట్రిక్ హెపటాలజీ, పీడియాట్రిక్ ఎండోక్రినాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నామన్నారు. తమ వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ, ఇక బతుకుతున్న భావించిన మా కుమార్తెను అంకుర్ ఆసుపత్రి వైద్యులు వైద్య సిబ్బంది అహర్నిశలు కృషి చేసి బతికించి సంపూర్ణ ఆరోగ్యం అప్పగించడం సంతోషకరమని, అందుకు ఆసుపత్రి వైద్యులు సిబ్బందికి చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో అంకుర హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- కాంగ్రెస్ పార్టీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కి రాయల్**



కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతున్న సీపీఎం, సిపిఐ నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారతదేశ అభివృద్ధికి రెండవ స్వాతంత్ర పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కి రాయల్ అన్నారు. శనివారం నగరంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ భారతదేశంలో ఒకపక్క ధరలు పెరిగి, మరోపక్క మతాలు,కులాలు పేర్లతో గ్రామాలలో దౌర్జన్యాలు పెరిగిపోతుందన్నారు. ఓటు ఓరుని ఆయుధమని ఎన్నికలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఓటు హక్కుతో ఉత్తమ పరిపాలకులను ఎంచుకోవాలన్నారు. నీచ రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే, సువర్ణ పాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి మధ్యము నగదు ప్రలోభాలకు గురి చేయకుండా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. 40 సంవత్సరాలుగా చిత్తూరు నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. చిత్తూరు అభివృద్ధి చెందాలన్న నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి చాలా అధ్వానంగా ఉందని రోడ్లు వెడల్పు చేయాలన్న తాగు నీటి సౌకర్యం కల్పించాలన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కనీసం జిల్లా కేంద్రంలో ఒక యూనివర్సిటీ లేకపోవడం దారుణం అన్నారు. చిత్తూరుకి న్యాయం జరగాలంటే ప్రతి ఒక్క పార్టీ నీతి నిజాయితీగా ఎన్నికలకు రావాలన్నారు. కూటమి అభ్యర్థులుగా సిపిఐ సిపిఎం అభ్య ర్థులు మద్దతుతో చిత్తూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్య ర్థిగా తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని, రాష్ట్ర అధికార పార్టీని గద్దె దించి, ఇండియా కూటమినీ గెలిపించాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కి రాయల్‌కు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలుపుతూ ఉందన్నారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీని ఓడించి, ఇండియా కూటమిని గెలిపించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ దేశ సంపద కొల్లగొడుతున్న మతోన్మాద బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి గెలుపొందుతుందని కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు పలుకుతుందన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రం అభివృద్ధికి మూసుకోలేదన్నారు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధనలక్ష్మి ధనంజయ నాయుడు, సిపిఐ నాయకులు జనార్ధన్, సిపిఎం నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కొండేపాటి గంగా ప్రసాద్‌కు టీడీపీ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సూళ్లూరుపేట పట్టణంలోని కొండేపాటి గంగా ప్రసాద్ స్వగృహంలో ఆయనను కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక ను కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట శాసనసభ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూళ్లూరుపేట, పరిసర ప్రాంతాలలో పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన కొండేపాటి గంగా ప్రసాద్ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఆయన వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏ.యంసి. చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గూడూరు సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీరాం ప్రసాద్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు అవధానం సుధీర్, మొదలగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమ్మవారి సేవలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహార్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహార్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద టి.టి.డి. జె.ఈ.ఓ. వీరబ్రహ్మం, వి.జి. ఓ. బాలిరెడ్డి డిప్యూటీ ఈ.వో. గోవింద రాజన్, ఏ.ఈ.వో. రమేష్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్లు శేషగిరి, చంద్రశేఖర్, ఏవిఎస్వో సతీష్ కుమార్, వి.ఐ. ప్రతాప్, అర్చకులు బాబుస్వామి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, సుభాస్కర్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మబ్బు దేవనారాయణను కలిసిన టీడీపీ నాయకులు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణిని మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ ఎం.జి రెడ్డి, రేణిగుంట మాజీ సర్పంచి జ్యోతి నారాయణ, అమర్నాథ్ రెడ్డి, సాగర్. అనంతరం దేవనారాయణిని పుష్పగుచ్ఛం దుసాలువతో ఘనంగా సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో అధికారికి గాయాలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో అధికారికి గాయలు ఐన ఘటన మండలంలోని చెంబడిపాలెం వద్ద చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు.పోలీసులు కథనం మేరకు నాయుడుపేట నుండి శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఆదినారాయణ కారును శ్రీకాళహస్తి నుండి నాయుడుపేటకు వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జిల్లా అధికారి ఆదినారాయణకు గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోగుతొట్టి మురళి ఆధ్వర్యంలో 100 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పెన్నేపల్లిలో ప్రారంభమైన బైక్ ర్యాలీ శిరసనంబెడు,చెంబెడు,పునబాక మీదగా నెలబల్లిలో ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కలిచేటి నరసింహులు,బీజేపీ నాయకులు భరత్, నరసయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నాగిరెడ్డి



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** నాయుడుపేట మునిసిపాలిటీ పరిధిలోని 6వ వార్డు 65వ బూత్ వైయస్సార్సీపీ మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యన్‌సిఆర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి విభాగ జిల్లా కార్యదర్శి మీజూరు బాల (వంశీ), మాజీ ఏయంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బూత్ కన్వీనర్ పేర్నటి మోహన్, శశి, ఇర్ఫాన్, మీజూరు మౌర్యన్, అజీర్, సచివాలయ కన్వీనర్, గృహ సారథులు, వైసీపీ యువత పాల్గొని ఈ రాష్ట్రం లో జగనన్న చేసిన అభివృద్ధి పెడబడుగు బలహీన వర్గాలకు అందించిన సంక్షేమ ఫలాలు గురించి ఇవరిస్తు రాబోవు ఎన్నికలలో జగనన్న గుర్తు ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో. గెలిపించాలని వారికి వివరించారు.అదేవిధంగా ఎమ్మెల్యేగా సంజీవన్నను మంచి మెజారిటీతో గెలిపించి సియం జగన్‌కి గిఫ్ట్ గా అసెంబ్లీకి పంపాలని వారు ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించారు. వారికి అడుగడుగున ప్రజలు సంతోషంగా స్వాగతం పలికారు.

# టీడీపీతోనే ముస్లింల అభివృద్ధి

**- ఇఫ్తార్ విందులో తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జలసుధీర్ పవిత్ర రంజాన్ పండుగ దినాలను పురస్కరించుకొని, ఈ నెలలో అత్యంత భక్తి శ్రద్ధతో రంజాన్ ఉపవాస దీక్షలు ఉండే ముస్లింలకు పట్టణంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముందుగా ఉపవాస దీక్షలు ముగించేందుకు వారికి అఫ్, ఖర్జూర పండ్లను అందజేశారు, అనంతరం దైవ ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనలో బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో అనేకమంది ముస్లింలు పాల్గొన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ముస్లింలకు తెలియజేశారు, కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరు సోదరభావంతో మెలిగే పండుగే రంజాన్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన వంతుగా ము స్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీకాళహస్తిలో మైనారిటీలకు అనేక అభివృద్ధి పథకాలను షాది మహల్, మత ప్రార్థనలకు అనువైన చోట్లు, అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే, దక్కుతుందన్నారు, ముస్లింలంతా స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని, రానున్న ఎన్నికల్లో ఓడించడానికి సంసిద్ధంగా ఉన్నారని, ముస్లింలు తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు తాను దాసోహమై, ఈ పర్యాయం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గెలిచిన వెంటనే ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి అండగా ఉంటామని తెలియజేశారు.

# ఇంజనీరింగ్ కాలేజీలో కంటి వైద్యశిబిరం

**- బీ.సీ.ఎన్ విద్య సంస్థల చైర్మన్ బి.సి.నాగరాజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్ ఎస్ ఎస్ విభాగం, క్రిష్ణగిరి లెన్స్ మేకర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 నుండి 5 వ తేదీ వరకు ఫ్రీ ఐ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ బి.సి. నాగరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో 20 శాతానికి పైగా అంధత్వంలో ఇబ్బంది పడుతున్నారని, దృష్టి లోపాన్ని పరిష్కరించడం అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఒక ప్రధాన సమస్య అని తెలిపారు. వయస్సు, జన్యుపరమైన, పర్యావరణ పరమైన అనేక



కారణాలు బలహీనమైన దృష్టికి కారణమైనప్పటికీ.. రోజువారీ అలవాట్లు కూడా అంతే ముఖ్యంగా ప్రభావితం చేస్తాయన్నారు. ఎక్కువ సమయం ఫోన్ వినియోగం, ముఖ్యంగా కంప్యూటర్లో ఎక్కువ గంటలు పని చేయడం వలన చాలా మంది కంటి చూపు సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సాధ్యమైనంత వరకు ఫోన్లు, కంప్యూటర్లు ఎక్కువ సేపు చూడటం మానుకోవడం ఉత్తమం అని విద్యార్థులకు సూచించారు.కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కోవడానికి ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, జింక్, విటమిన్లు సి, ఈ ఉండే ఆహారాలు తీసుకోవాలన్నారు. ముదురు ఆకు కూరలు, గింజలు, గుడ్లు, నారింజ, సముద్రపు ఆహారాన్ని తీసుకోవడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం కనుక విద్యార్థులు తమకంటిని జాగ్రత్తగా కాపాడుకోవడానికి డాక్టర్స్ సలహాలు తీసుకోవాలన్నారు. ఈ ఫ్రీ ఐ స్క్రీనింగ్ క్యాంపు లో సుమారు 516 మంది బి.టెక్ స్టూడెంట్స్ ,94 డిప్లొమా స్టూడెంట్స్, 117 మంది బోధన, బోధనేతర సిబ్బంది తమ కంటి సమస్యలను పరిష్కారించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా ఎస్.సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా ఎస్.భాస్కరన్, ఎన్ ఎస్ ఎస్ కో -ఆర్డినేటర్ జె. మాధవన్, గంగాధరన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపాలో చేరిన టీడీపీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకాపాలోకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు రామచంద్ర కూల్‌లింక్స్ అధినేత గరికపాటి చంద్రశేఖర్ బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు పోలస్వామి స్వర్ణ మూర్తి, ఎస్వీఆర్ సైకిల్ షాప్ అధినేత శేషంశెట్టి ప్రభాకర్, ప్రముఖ వ్యాపారవేత పుట్టం రాజ వారి అనుచరులు సుమారు 200 మంది శనివారం కైకాల వారి సత్రంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వైకాపాల చేరిన వారు కరిష్మా, అఫ్రీన్, లలితమ్మ, సుబ్బమ్మ, శాంతమ్మ, లక్ష్మీ, సరస్సు, జ్యోతి, సంధ్య, జహారా, వేదవతి ,సహాదాది, రుక్మిణి, భాను, నూర్జా, కుమారి, బుజ్జి, ఆఫ్రిన్, రాణి, భారతి, లక్ష్మీ, జయ లక్ష్మమ్మ, గంగా, సుబ్బమ్మ, రమీజా, మస్తానీ, మారి, వహీదా, షమీం, మంజులమ్మ, కుషిద, అంబిక, దేసమ్మ, బుజ్జమ్మ, సావిత్రి, రాణమ్మ, గురమ్మ ,తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని విజయవంతంగా ఎటువంటి అడ్డదారుల్లో పోకుండా వాలంటీర్ల ద్వారా ప్రజలకే నేరుగా పథకాలను అందజేసిన జగనన్న పాలనకు ఆకర్షితులై వైకాపాలో



చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో మా వంతు సహాయపడి అఖండ మెజార్టీతో గెలిపించుకొని శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో ముందుకు వెళ్లడానికి మా వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు,బోర్డు మెంబర్ కంఠ ఉదయ్ కుమార్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టివేలు జయగోపాల్, ఉత్తరాజి శరవణ కుమార్,మాజీ కౌన్సిలర్ నాగరాజు,,సెన్నిరు కుప్పం శేఖర్,వెంకటేష్ బాబు, కొట్టె నరేష్, చింతామణి పాండు,అస్లాం, సాగీరాభీ, షర్మిల రాగూర్, అమర్, పుడి రవి, సత్య, కార్తికేయన్, వేదగిరి పత్తి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సచివాలయ సిబ్బంది

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బిట్ 3 గ్రామ సచివాలయ ఉద్యోగి మానవత్వాన్ని చాటుకున్నాడు. శ్యామసుందరపురం కాలనీలో నివాసముంటున్న ఎంబేటి ముత్యాలయ్య వికలాంగుల పింఛనుదారుడు అయితే ఇటీవల తన ఎడమ కాలు ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కోట బిట్ 3 సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ హైమావతి, డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావు ఓ నిరుపేదకు ఎలాగైనా పింఛను అందించాలని నిర్ణయానికి వచ్చారు. వెంటనే



డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావు తన సొంత ఖర్చులతో ద్విచక్ర వాహనంపై నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంబేటి ముత్యాలయ్యకు వద్దకు వెళ్లి పింఛను అందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఎంబేటి ముత్యాలయ్య నేను నడవలేని స్థితిలో ఉన్నా నా వద్దకు వచ్చి పింఛను అందించిన వెల్ఫేర్ అసిస్టెంట్ హైమావతి,డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పవిత్ర రంజాన్ వేళ..
# సోదరభావాన్ని పెంపొందించే ఇఫ్తార్

### చంద్రగిరి మసీదుల్లో ఇఫ్తార్ విందుకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పవిత్ర రంజాన్ పండగను ప్రతి ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాక్షించారు. రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శనివారం రాత్రి చంద్రగిరి పరిధిలోని 13 మసీదుల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ముస్లింలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అంతే కాకుండా షాల్, టోపీ తో సత్కరించారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ అల్లా దయతో, ప్రజల ఆశీస్సులతో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పాటవుతుంద న్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా సంక్షేమ పాలనను అందిస్తారని తెలిపారు. ఉపవాస దీక్ష ముగిసే రాత్రి సమయంలో ఇఫ్తార్ విందుతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. 30 రోజుల పాటు ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. రానున్న రంజాన్ వేడుకలను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ ఇఫ్తార్ విందు వేడుకల్లో దాదాపు 7 వేల మంది ముస్లింలు పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు మస్తాన్, మసీద్ ప్రెసిడెంట్ ఎతినేషా, షేక్ సేటు, టిప్పు, ఎంపీటీసీ చంద్రమౌళి రెడ్డి, పట్టణ అధ్యక్షులు పీసీఆర్, ఆర్.ఎస్.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి : కలెక్టర్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ మేరకు ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీ కానున్న నేపథ్యంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు పోలీస్ సూపరింటెండెంట్లకు పోలీస్ కమి షనర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేయగా తిరుపతి కలెక్టరేట్ వీడి యో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్, సంబంధిత అధికారులతో కలిసి హాజరై సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లా లో పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియ మావళి పటిష్టంగా అమలు చేయాలని, ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లను అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్ లు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి సంబంధించి సీజ్ చేసిన నగదు తదితర వాటిని త్వరితగతిన పరిష్క రించి సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది కలగకుండా చూడాలని, పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలె క్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ క్లెయిమ్స్ పెండింగ్ డిస్పో జల్ నాణ్యతతో కూడి ఉండాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశిం చారు. లాగిన్ క్రెడేన్సియల్ లు జాగ్రత్తగా బాధ్యతగా సంబంధిత అధి కారులు మాత్రమే వినియోగించాలని, ఇతరులకు లాగ్ ఇన్ వివరాలు పంచుకోరాదని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎంసిసి నోడల్ అధికారులు సక్రమంగా పర్యవేక్షించి అమలు చేయా లని అన్నారు. సి-విజిల్ ఫిర్యాదులను ఫిర్యాదు అందిన 100 నిమిషా ల్లో పరిష్కరించేలా ఉండాలని, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ తదితర విభాగాలు వారి బాధ్యతలను అప్రమత్తంగా నిర్వర్తించాలని తెలిపారు. నిర్లక్ష్య వైఖరి ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెసి, ఈఆ ర్ఓ వెంకటగిరి ధ్యానచంద్ర, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమి షనర్, ఈ ఆర్ ఓ తిరుపతి, అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓలు కిరణ్ కుమార్, నిషాంత్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, చంద్రముని, నరసింహులు, జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనసేనకు అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సాధనతో జనసేన అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో తిరుపతిలోని 20 వార్డుల అధ్యక్షులు, బూత్ లెవెల్ నాయకులతో ఎన్నికల సన్నాహాగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరై జనసేన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలో పార్టీ బలంగా ఉందని, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి జనసైనికుడు కంకణబ



జనసేన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉమ్మడి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



ద్ధులు కావాలని పిలుపునిచ్చారు. జనసేన టీడీపీ బీజేపీ పార్టీల ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి జనసైని కుడు గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. తిరుపతిలో పార్టీ పటిష్టంగా ఉందని, ప్రతి వార్డులో వార్డ్ అధ్యక్షులు, బూత్ లెవెల్ కమిటీలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. బీజేపీ టిడిపి నేతలతో కలిసి పార్టీ శ్రేణులు ఉమ్మడిగా పార్టీ అధినాయకత్వం సూచించిన కార్యాచరణ అమలయ్యేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ లను అత్యంత మెజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్, మోడీ, చంద్రబాబులకు కానుకగా ఇవ్వాలని, ఆ దశగా కార్యకర్త స్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, జనసేన రాష్ట్ర జిల్లా, నగర వార్డు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# నగరి టౌన్ వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు

**పుత్తూరు/నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణానికి చెందిన పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు నగరి పట్టణానికి చెందిన దేశం మన దేవాలయం మాజీ చైర్మన్ కంచి బాబు రెడ్డి వారి అనుచరులతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గాలి భానుప్రకాష్ పార్టీ కండువాలను కప పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నగరి మున్సిపాలిటీ 141 వ బోధించార్జ ఆధ్వర్యంలో 30 మంది మహిళలు కూడా వైసీపీలో వేడి తెలుగుదేశం పార్టీలో నిశ్చయగా వారికి కూడా పార్టీ కండువాలను కత్తి భాను ప్రకాష్ ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న మోసాలను గమనించి పలువురు టీడీపీ ఆదరిస్తున్నారని వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భాను ప్రకాష్ తెలిపారు పార్టీ గ్యారెంటీలను సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు వైసీపీ నుంచి టిడిపి చేరిన వారిలో కంచి బాబు రెడ్డితోపాటు వారి అనుచరులు బాలాజీ, భాను, మోహన్, దేవా, తులసి, శేఖర, విజీ, బాబు భాయ్, రామ్మూర్తి, చిరంజీవులు, సికిందర్ భాయ్, రాజన్లు ఉన్నారు అలాగే నగరి నియోజకవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ వడివేలు,కౌన్సిలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నగరి మున్సిపాలిటీ కొత్తపేట కు చెందిన 40 మంది యువత తెలుగుదేశంలో చేరగా గాలి భాను ప్రకాష్ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# 80 మంది వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

### - టీడీపీ నాయకుల వాఖ్యలపై నిరసన



**సోమల, మేజర్‌న్యూస్:** టీడీపీ నాయకల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమల మండలం పరిధీలో అన్నెమ్మగారిపల్లె సచి వాలయంలో ఏడుగురు, ఆవులపల్లె సచివాల యంలో 15 మంది, ఇరికిపెంట సచివాల యంలో 3 మంది, కందూరు సచివాల యంలో 11 మంది, పెద్ద ఉప్పరపల్లె సచివా లయంలో 22 మంది, నెల్లిమంద సచివాలయంలో 12 మంది, 81 చిన్న ఉప్పరపల్లె సచి వాలయంలో ఐదుగురు, దిడ్డివారిపల్లె సచివాలయంలో నలుగురు, సోమల సచివాలయంలో ఒక్కరు చొప్పున 9 పంచాయతీలలో 80 మంది రాజీనామాలు చేశారు. శనివారం రాజీనామా లేఖలను స్థానిక పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. రాజీనామాలను ఆమోదించినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను చేరవేస్తున్న తమపై టీడీపీ నాయకులు నిందలు వేయడం దారుణమన్నారు. నిశ్వార్థంగా సేవ చేసే తమపై చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా రాజీనామా చేసినట్లు తెలిపారు. తామంతా కలిసి కట్టుగా పనిచేసి మరొక సారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ)సభ్యులుగా పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు కృచి చేస్తామని తెలిపారు.

### చెరువులో సీతాసమేత శ్రీరాముడు
# పట్టించుకొనే నాథుడే లేరా?

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** హింధూ సంప్రదాయం ప్రకారం దేవుడంటే భయం, భక్తి ఉండాలి. దేవుడు గుడిలో ఉన్నంత సేపు పూజింపబడతాడు. గుడి బయటకు వస్తే చెరువు మొరవలో పడి ఉంటాడు. ఎండనక, వాననక పిచ్చిమొక్కల మధ్య దేవుడు పడి ఉన్నాడు. ఇదేనా మన హిందూ సంప్రదాయం అని వెక్కివెక్కి ఏడ్చినట్లు, దీనంగా పడి ఉన్నాడు. ఇలా చెరువులో పడిఉన్న శ్రీరామచంద్రుని మాత్రం సీతాదేవి, తమ్ముడు లక్ష్మణుడు, ఆంజనేయుడు నీ వెంటే మేమంతా అంటూ వాళ్ళుకూడా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో బత్తలాపురంకు వెళ్ళే దారిలో కోటూరు, బత్తలాపురం, చౌడేపల్లి మూడురోడ్లకూడలిలో పక్కనే నూతనంగా ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేసి పాతగుడిని పునర్ణిర్మాణం చేసే క్రమంలో గుడిలో గల పాత విగ్రహాలను తెచ్చి చెరువులో పారేశారు. అప్పటి నుండి దేవుడి ఆత్మ క్షోభిస్తుంది. వెంటనే హింధూ పరిరక్షణ సమితి వారు ఎండకు ఎండుతున్న దేవుని నీడకు చేర్చాలని భక్తులు కోరుచున్నారు.



జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నేటి ఓటు రేపటి భవిష్యత్తు

**అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని నేడు మీరు వేసే ఓట్లు రేపటి భవిష్యత్తుకు మంచి బాటలుగా నిలుస్తాయని నగరపాలక స్వీప్ నోడల్ బృందం ఓటు హక్కు ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కల్పించింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. షన్మోహన్ ఐఏఎస్, ఆర్వో, జేసీ పి. శ్రీనివాసులు ఐఏఎస్ వారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మార్గదర్శకంలో నగర పాలక స్వీప్ నోడల్ టీం సభ్యులు నగరంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కుక్కలపల్లి పోలింగ్ కేంద్రం పరిధిలో మహాభారత ఉత్సవాలు జరుగుతున్న ధర్మరాజుల ఆలయం వద్ద మహిళలకు ఓటు హక్కు ప్రాధాన్యత, ఎథికల్ వోటింగ్, ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కుటుంబ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్రం, దేశ అభివృద్ధిలోనూ మహిళలు తమ ఓటు హక్కు ద్వారా అంతే కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు వేస్తామని మహిళలంతా ప్రతిజ్ఞ చేశారు. కళాజాత బృందాల ద్వారా దొడ్డిపల్లి ఉన్నత పాఠశాల, మురకంబట్టు ప్రాంతాల్లో జానపద పాటలు, పద్యాల ద్వారా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంహెచ్వో, స్వీప్ అసిస్టెంట్ నోడల్ అధికారి చిన్నయ్య, స్వీప్ నోడల్ టీం సభ్యులు పాల్గొన్నారు.




## ఆధ్యాత్మికతతో ఆనందమయ జీవితం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...నిత్యం భగవంతుని సారిస్తూ ఆధ్యాత్మికతతో కొనసాగితే జీవితం ఆనందమయం అవుతుందని నగర సంకీర్తన మండలి అధ్యక్షులు గుండాల గోపీనాథ్ రెడ్డి తెలియజేశారు. శనివారం ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అనేక ఆలయాలు ఉన్నాయి. వీటి సందర్శనార్థం నిత్యం వేలాది మంది భక్తులు ఆలయాలను సందర్శించుకుంటారు. అయితే భక్తులతో పాటు నగరంలో మరింత భక్తి భావం పెంచాలన్న సంకల్పంతో నగర సంకీర్తన మండలిగా స్థానిక ప్రజలు ఏర్పడి ప్రతి శనివారం గోవింద నామ సంకీర్తనలతో ప్రజలలో భక్తి భావం పెంచేందుకు సంకల్పించారు. ఇందులో భాగంగా గత నాలుగు వారాలుగా ప్రతి శనివారం స్థానిక గోవిందరాజు స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి కళాకారులు వాయిద్య మేళ తాళాలతో అన్నమయ్య సంకీర్తనలను ఆలపిస్తూ మాడవీధులలో సంకీర్తన గోష్ఠి చేపట్టరు. ఈ సందర్భంగా స్థానిక కళాకారు మాట్లాడుతూ సకల దేవతల నిలయమైన తిరుపతి నగరంలో శ్రీవెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ నగర సంకీర్తన చేయడం ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. అనంతరం నగర సంకీర్తన మండలి సభ్యులు మునిరత్నం ఆచారి, విక్రమ్ స్వామి కన్నా రెడ్డి అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమం నగర సంకీర్తన మండలి సభ్యులు కసవనూరు వాసు రెడ్డి, కొండే చెంగారెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, శంభోల హరినాథ్, రాజశేఖర్ రెడ్డి ,పొన్నాల జేజిరెడ్డి, తిరుపాలాచారి, మోహన్ రెడ్డి ,నాదమున్ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, మునినాథరెడ్డి, ధనలక్ష్మి, శారద, ముని కుమారి, మహాలక్ష్మి ,సుశీల, పాల్గొన్నారు.

## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**చంద్రగిరి, మేజర్ న్యూస్...**చంద్రగిరి ప్రజలు హెచ్.డి.యఫ్.సి బ్యాంక్ నూతన శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాఖ మేనేజర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణం పాతపేట ధర్మరాజుల ఆలయ సమీపంలో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ నూతన శాఖను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీ రేట్లుతో రైతులకు, చిన్న, పెద్ద వ్యాపారస్తులకు, రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భావన నిర్మాణాలకు వాహనాల కొనుగోళ్లకు దీర్ఘకాలిక రుణాలు అందించనున్నట్లు చెప్పారు. బంగారు ఆభరణాల పైన సరసమైన వడ్డీరేట్లతో నగదు ఇస్తామన్నారు. త్వరలో లాకర్ సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశాలాక్షి జనార్ధన్ రెడ్డి, బ్లూ ల్యాండ్ అధినేత నరేంద్ర నాథ్ రెడ్డి, క్యాండార్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ శ్వేత, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ క్లస్టర్ హెడ్ ముని శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## పులివర్తి వినీల్ కు టీడీపీ నేతల ఆశీస్సులు

**పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**చంద్రగిరి, మేజర్ న్యూస్** ...తండ్రి చేస్తున్న పోరాటంలో తన వంతు కృషి చేస్తూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిన చైతన్య పరిచే చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం తిరుపతి రూరల్ లోని టీడీపీ పార్టీ కార్యాలయంలో నేతలు భారీ బర్త్ డే కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తండ్రిలోని కష్టపడే తత్వం, తల్లిలోని పట్టుదల పులివర్తి వినీల్ లో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధిని చూసి ఓటెయ్యండి

**ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు**



**సోమల,మేజర్ న్యూస్:** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,గ్రామగ్రామాన చేసి అభివృద్ధి,కల్పించిన సౌకర్యాలను చూసి మరోసారి పట్టం కట్టాలని సోమల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు అన్నారు.శనివారం మండలంలోని నెల్లిమంద పంచాయతీ కమ్మపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా పెన్షన్లు,అభివృద్ధి పథకాలు ఇంటింటికి చేరాలన్నా...మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలను నెరవేరాలంటే మళ్లీ మనం జగనన్నను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అందించిన లబ్దిని వివరించి కరపత్రాలను అందజేశారు.సోమలలో వైస్ ఎంపీపీ ప్రభాకర,సీనియర్‌నేతలు రమణ,శ్రీరాము లు,శ్రీనివాసులు,అడుసుపల్లె సురేంద్ర,వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా. నియోజకవర్గ బిసీ సంఘం అధ్యక్షుడు నడిగడ్డ వెంకటరమణ,నేతలు పీఎల్‌ఆర్ రాజారెడ్డి, ఐలా సూరి,రాంబాబు, తాతమల్లయ్య,



కుమార్ రాజ,వెంకటరమణ, గన్నా పురుషోత్తం, సుబ్బుయాదవ్, సోమశేఖర,రత్న యాదవ్,రవి, ఖాదర్ వల్లి,బాలాజీ,బాలు,చెన్నకేశవులు (కేసీ), కాలనీ శ్రీరాములు,నక్కా నరసింహులు, దశరదయ్య,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ముస్లిం బాయి బాయి

**మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు**

**టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :**హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతోనే ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం పాకాల మండలం, పారసనిపల్లి పంచాయతీ, మహమ్మద్పూర్ (తురకపల్లి)లో ముస్లిం సోదరుల ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కు ఆమె హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని పులివర్తి సుధారెడ్డి వెల్లడించారు. నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## హెడ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**హెడ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నగర పరిధిలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (హెడ్స్) ఆరోగ్యం, విద్యా, వ్యవసాయం అభివృద్ధి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ యాదవ్ పాల్గొని బీసీ సాధికారిత రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జి మునిశేఖర్ రాయల్ తో కలిసి ప్రారంభించారు. 200 మంది పాదచారులకు, ప్రజలకు నీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెడ్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరంలో మండుతున్న ఎండల నుంచి శ్రీవారి దర్శనానికి నడిచి వెళ్లే భక్తులకు స్థానిక పాదచారులకు వేడి తపిడికి ఉపశమనం కల్పించాలన్న సహృదయంతో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. వేసవి కాలం మొదలు కావడంతో ఎండ తీవ్రంగా ఉండడంతో అలిపిరి గరుడ విగ్రహం వద్ద, చెన్నారెడ్డి కాలనీ, మెడికల్ కళాశాల వద్ద, రైల్వే కాలనీ, బాలాజీ బస్టాండ్ వద్ద తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, భూపతి, ప్రకాష్, కృష్ణా రాయల్, శివకుమార్, హరి, కొండమ్మ, రత్నమ్మ, సురేష్, సాయి, శీను, ప్రవీణ్, మునెమ్మ పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు





తిరుమల, మేజర్‌న్యూస్ :తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఏపీ హైకోర్టు జడ్జ్ ఏపీ హైకోర్టు జడ్జ్ మండవ కిరణ్మయి, డి ఐ జి అమ్మిరెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# భక్తిశ్రద్ధలకు ప్రతీక రంజాన్ పండుగ

## రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ముస్లింలకు ప్రీతికరమైన రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళ పొదుపు సంఘాల గౌరవార్థం శనివారం రాస్ ప్రధాన కార్యాలయంలో ముందస్తు రంజాన్ పండుగ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడారు. భక్తిశ్రద్ధలకు ఉపవాస దీక్షకు ప్రతీక రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ సంస్థ తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి వారిలో అవగాహన కల్పించి చైతన్యాన్ని పెంచామన్నారు. ఇంటికి పరిమితి కాకుండా ప్రతి మహిళ స్వశక్తితో ఎదిగి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి సహకరించి ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లల్ని బాగా చదివించి సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. నవభారత్ సేవా సమాజ్ ప్రధాన కార్యదర్శి రెహమతుల్లా మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో పండగ విశిష్టతను రాస్ మహిళా పొదుపు సంఘాలలో సోదరీమణులందరినీ ఆహ్వానించి వారికి రంజాన్ మాసం విశిష్టత రంజాన్ మాసంలో ఉండే కఠోర నియమ నిబంధనలు దానివల్ల కలిగేటువంటి ప్రయోజనాలను వివరించారు. రాస్ మహిళా పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు మాట్లాడుతూ మహిళ పొదుపు అప్పులకే పరిమితం కాకుండా వారికి చేతివృత్తులలో శిక్షణ ఇచ్చి కుటుంబంలో ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. హజరత్ మౌలానా మునవర్ వారి ప్రార్థనతో 6:28 నిమిషాలకు ఆహార నియమాలు పాటించి ఇఫారి ను ప్రారంభించారు. అనంతరం ఈ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు సోదరీమణులుకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 150 మంది ముస్లిం సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది కరుణాకర్, బాలాజీ, నాగేశ్వర్, సత్యనారాయణ చౌదరి, నాగరాజు, రామాంజులు పాల్గొన్నారు.

# మీకు మేలు జరిగి ఉంటే ఫ్యాన్‌కు ఓటు వేయండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్నికల ప్రచార భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ అభ్యర్థి వెంకట మిథున్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి దళిత విభాగం మల్లారపు మధు బాబు అదేవిధంగా ఆనంద ప్రకాష్ మండల దళిత నాయకుల ఆధ్వర్యంలో చౌడేపల్లి, పెద్దయల్లకుంట్ల గ్రామాల్లో మన పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, మిథున్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద ప్రకాష్ రాష్ట్ర ఎస్సీ కార్యదర్శి మల్లారపు మధు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చిన్న రాయుడు చౌడేపల్లి మండల ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు చారాల వరదన గోవిందు, కాటిపేరి భాస్కర్, బోయకొండ డిష్ సూరి, శెట్టి పేట శంకరప్ప, దళిత నాయకులు ప్రచారంలో పాల్గొనడం జరిగినది. ఏ రాష్ట్రంలోగాని ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి వర్గానికి ప్రతి ఒక్కరికీ పథకాలు అందే విధంగా పేదలకు బడుగు బలహీన వర్గాలకు మేలుజరిగినది. మీకు మేలు జరిగి ఉంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకి ఓటు వేయవలెను ప్రచారం చేయడం జరిగింది.



# అనుపల్లిలో టీడీపీ ఇంటింటి ప్రచారం

## ఘనంగా పులివర్తి వినిల్ పుట్టినరోజు వేడుకలు.

రామచంద్రపురం మేజర్‌న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) గెలుపు కోసం అనుపల్లి పంచాయతీ అనుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం సాయంత్రం అనుపల్లి గ్రామంలో పులివర్తి వినిల్, ఆరి లీలా మోహన్ నాయుడు జన్మదిన సందర్భంగా భారీ కేకును కట్ కట్ చేశారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుపై ఓటేసి పులివర్తి నానిని గెలిపించాలని ఓటర్లను కోరారు. మండల టిడిపి అధ్యక్షుడు తిరుమల రెడ్డి మాట్లాడుతూ పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అనుపల్లి పంచాయతీలో డీకేటి భూముల సమస్య పరిష్కారం చేస్తారని రైతులకు తెలిపారు. టిడిపి గెలుపుతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ డి బిందు మాధవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రగిరి నియోజకవర్గానికి పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, జవాజి ప్రకాష్, లో శెట్టి రూపు రాయల్, కానాల ప్రసాద్ రెడ్డి, కే గోపాల్ రెడ్డి, టి మొగల్ రెడ్డి, బండి విజయ్ కుమార్ రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, టి వెంకటేష్ రెడ్డి, వి కృష్ణమూర్తి, బొడ్డు సోము రాయలు, బొడ్డు మధుసూదన్ రాయల్, వై సుబ్రహ్మణ్యం రెడ్డి, కె సోమశేఖర్ శెట్టి, కే నరసింహారెడ్డి, జి మహేష్, ఏ కుమార్, రమేష్ కోటేశ్వర్ రెడ్డి, గంగాధరం రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారి మారినా మారని నేమ్ బోర్డు!

## - సమాచార హక్కు చట్టం ఊసే లేదు






**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారుల పనితీరు నిమ్మకు నీరెత్తినట్లుంది. ఎన్నిసార్లు హెచ్చరించిననూ మారని వైనం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్నటువంటి మెడికల్ ఆఫీసర్ 9 ఫిబ్రవరి 2024 న బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇక్కడే పనిచేస్తున్నటువంటి డాక్టర్ కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ బదిలీ అయ్యి నేటికి సుమారు రెండు నెలలు గడుస్తున్ననూ బోర్డులో మాత్రం ఇప్పటికి అతని పేరు తొలగించలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం తన విధినిర్వహణలో జవాబుదారి తనం, పారదర్శకత ఉండాలని సమాచార హక్కు చట్టం 2005 తీసుకొని వచ్చింది. ఆసుపత్రి ప్రాంగణంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఉన్నా ఖాళీగా దర్శనం ఇస్తుంది. ఎవరికైనా ఆసుపత్రికి సంబంధించిన వివరాలు కావాలంటే ఎలా? చెప్పంది. ఆసుపత్రికి సంబంధించిన వివరాలు ఎవరిని అడగాలి? అని ప్రజలు అంటున్నారు. అంతే కాకుండా ఇక్కడ ఎవరెవరు పనిచేస్తున్నారు. ఏదైనా వైద్య సహాయం కావాలంటే ఎవరిని సంప్రదించాలనే వివరాలు ఎక్కడ సేకరించాలి. అదే గనుక సమాచార హక్కు చట్టం బోర్డు ఉంటే ప్రతి పౌరుడు తనకు కావలసిన సమాచారాన్ని సహా చట్టంద్వారా సేకరించుకుండాడు. వెంటనే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**కోట, మేజర్ న్యూస్:** పట్టణంలో భారతీయ జనతా పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కోట మండల అధ్యక్షుడు సారంగ రమేష్ బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. రమేష్ బాబు మాట్లాడుతూమాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. 44 ఏళ్ల శ్రమ, త్యాగాలతోదేశంలో ప్రధాన జాతీయపార్టీగా ఆవిష్కరించిందన్నారు. బిజెపిని ఈ స్థాయికి తీసుకువచ్చిన మహానుభావులందరికీ నివాళులర్పిస్తున్నామన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం 2024 లో 400 సీట్ల మైలురాయిని చేరుకోబోతుందన్నారు. 2014లో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నేషన్ ఫస్ట్ నినాదంతో దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ సంస్కరణలు చేపట్టిందన్నారు. దేశం స్వయం సమృద్ధి సాధించడంలో మోడీ టీం జనలేని కృషి చేసిందన్నారు. దేశ చరిత్రలో అపరిష్కృతంగా ఉన్న కఠినమైన సమస్యలకు మోడీ ప్రభుత్వం లో జవాబు లభించింది అన్నారు. బీజేపీ తన అభివృద్ధి, సుపరిపాలన, జాతీయవాద విలువలకు



ఎల్లప్పుడూ అంకితమై ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష, వెంకటేశ్వర్లు,ఎస్ పరశురాం సాయి, గణేష్ ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు.